# బీఆర్ఎస్‌తోనే ప్రజల జీవితాల్లో వెలుగులు

- విపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు
- కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- నడిగూడెం, అనంతగిరి మండలాల్లో విస్తృత ప్రచారం



నడిగూడెం : గోపాలపురం ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

ప్రనడిగూడెం, నవంబర్ 14 : బీఆర్ఎస్ పార్టీతోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన మండలంలోని కేశవపురం, వేణుగోపాలపురం, బృందావనపురంతో పాటు మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లం మల్లన్నకు ప్రజలు బతుకమ్మలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడిగూడెం మండలాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ పార్టీనేనన్నారు. నాడు కరెంట్ కోసం రోడ్లు ఎక్కితే.. ప్రస్తుతం 24గంటల కరెంట్‌తో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 18ఏండ్ల నుంచి రాజకీయంలో ఉన్నానని, నమ్ముకున్న వాళ్లే తనను నట్టేట ముంచారని ఆరోపించారు. ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని సీఎం కేసీఆర్ కల్పించారని, అందుకు ఆయనకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ఎలాంటి గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. నియోజకవర్గంలో పెద్దలమని చెప్పుకునే నాయకులంతా ఒకచోట చేరి బీఆర్ఎస్‌ను విమర్శిస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇన్ని రోజులు గుర్తుకు రాని ప్రజలు ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులకు గుర్తుకొచ్చారా అని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఈ నాయకులంతా ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలో తనను మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికను ప్రచారం చేసి మండలంలో అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఊహించని విధంగా అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతీ మధుబాబు, పార్టీ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, దేవబత్తిని సురేశ్‌ప్రసాద్, పాలడుగు ప్రసాద్, కాసాని వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్లు పుట్టా రమేశ్, గోసుల రాజేశ్, బడేటి చంద్రయ్య, అనంతుల ఆంజనేయులు, అనంతుల మహేశ్, ఖలీల్ అహ్మద్, నలమాద నారాయణరావు, లాల్‌మహ్మద్, బోనగిరి ఉపేందర్, రఫీ, కాసాని ఉపేందర్, చలపతి, దున్నా సుధాకర్, దాసరి శ్రీను, బొల్లం శ్రీను, ఎంపీటీసీ గోలి సునీతావెంకటేశ్వర్లు, జలీల్, ధనయ్య, ప్రవీణ్, వీరబాబు, మురళి, శివకృష్ణ పాల్గొన్నారు.

అనంతగిరి : మండలంలోని వసంతాపురం, వాయిలసింగారం గ్రామాల్లో బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను ఆపాలంటున్న కాంగ్రెస్‌కు మద్దతిస్తే మన బతుకులు ఆగమైపోతాయన్నారు. కోదాడపై మరోమారు బీఆర్ఎస్ జెండాను ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు గింజుపల్లి రమేశ్, వసంతాపురం, వాయిలసింగారం సర్పంచులు పులిగండ్ల శ్రీనివాస్‌రావు, బుర్ర రజిత, ఉప సర్పంచ్ నాగరాజు, నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్‌రావు, వెంకటప్పయ్య, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, విశ్వేశ్వర్‌రావు, హనుమంతు వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.



నడిగూడెం : బృందావనపురంలో ప్రచారంలో పాల్గొన్న ప్రజలు



రత్నవరంలో గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

## కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లోకి..

నడిగూడెం : మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాసాని శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో 30కుటుంబాల వారు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని పలు పార్టీల నాయకులు తండోపతండాలుగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్‌కు నాయకులు తప్ప కార్యకర్తలు లేని పార్టీగా మిగిలిపోనుందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మండవ నాగమణి, మిర్యాల ఆంజనేయులు, మొక్కా గోపయ్య, మోత్కూరి రామాచారి, పప్పుల వెంకటనారాయణ, కలకొండ ఏసు, మండవ వెంకటయ్య, మండల పిచ్చయ్య, కాసాని ఉపేందర్, మొక్కా ఉపేందర్, కాసాని రాంబాబు, ఎరగాని రవి, కాసాని గురవయ్య, కాసాని రాజు, లింగయ్య ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు, పార్టీ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, బడేటి చంద్రయ్య, దేవబత్తిని సురేశ్‌ప్రసాద్, కాసాని వెంకటేశ్వర్లు, పోలంపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రజల మనస్సు ఎరిగిన నాయకుడిని గెలిపించాలి

- నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కోదాడ టౌన్, నవంబర్ 14 : వచ్చే ఎన్నికల్లో ప్రజల మనసెరిగిన నాయకుడిని ఎన్నుకోవాలని కోదాడ సహకార సంఘం చైర్మన్ ఆవుల రామారావు కోరారు. పట్టణంలోని 28, 29 వార్డుల్లో మంగళవారం ఆయన బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చందు నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్ వంటిపులి రమాశ్రీనివాస్‌తో కలిసి గడపగడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యారంటీ లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అలాంటి పార్టీ చేప్పే మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. గతంలో ఎమ్మెల్యేను కలవాలంటే ప్రజాప్రతినిధులమైన తామే కారులో హైదరాబాద్‌కు వెళ్తే రెండు, మూడు రోజుల తర్వాత వారి దర్శనం దొరికేదని, మరి సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం కోదాడలో ఆ పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికలో ప్రజలు కారు గర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా బొల్లం మల్లయ్యయాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మల్లికార్జున్, గడియారం శ్రీను, సుంకర అభిదర్ నాయుడు, రాము, ఉమ పాల్గొన్నారు.



28వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ టౌన్ : బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందని ఆ పార్టీ కార్మిక విభాగం జిల్లా నాయకుడు నయీమ్ అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. అనంతరం మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : రాష్ట్రంలో సకల జనులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి సంక్షేమాన్ని కొనసాగించుకుందామని ఆ పార్టీ పట్టణ నాయకుడు ఎస్‌కే.నయీం, ఎండీ.ఖాజాభాయ్ అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని 26,33 వార్డుల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఓటర్లు తమ ఓటును ఆలోచనతో వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఫాతిమా, ఖదీర్, సాధిక్, దొంగరి శ్రీను, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోదాడ రూరల్ : 33వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునగాల : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విభలాపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం మైనంపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిటీ నియమించారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

మునగాల : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ, ఉప సర్పంచ్ జితేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, గౌని శ్రీనివాస్, మదర్ పాల్గొన్నారు.



మునగాల : గణపవరంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ విజయ



మునగాల : విభలాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎన్.శ్యాంసుందర్

## చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

- న్యాయమూర్తి శ్యాంసుందర్

కోదాడ రూరల్, నవంబర్ 14 : పాఠశాల దశలోనే విద్యార్థులు రాజ్యాంగం, చట్టాలు, న్యాయ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోదాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎన్.శ్యాంసుందర్ సూచించారు. భారతీయ న్యాయ ప్రాధికార సంస్థ అధ్వర్యంలో పట్టణంలోని తేజ విద్యాలయంలో మంగళవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు న్యాయపరమైన అంశాలు వివరించారు. సమాజంలో వ్యక్తులు, సంస్థల మధ్య ఏర్పడే సమస్యల పరిష్కారానికి ప్రధాన మార్గాలు వివరించారు. ఇటీవల క్విజ్ పోటీల విజేతలను అభినందించారు. కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శరత్‌బాబు, మండల లీగల్ సెల్ ఇన్‌చార్జి అనిత, న్యాయవాదులు యశ్వంత్, ఉయ్యాల నర్సయ్య, చలం, హనుమంతరావు, రాజు, పాఠశాల డైరెక్టర్ సోమిరెడ్డి, ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనివాసశర్మకు సీతారాం రుంగ్తా స్మారక పురస్కారం

గరిడేపల్లి, నవంబర్ 14 : సీఎస్ఐఆర్(జాతీయ భూ భౌతిక పరిశోధనా సంస్థ) హైదరాబాద్‌లో శాస్త్రవేత్తగా పని చేస్తున్న మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన డాక్టర్ ద్రోణ శ్రీనివాసశర్మకు సొసైటీ ఆఫ్ జియో సైంటిస్ట్స్ అండ్ అలైడ్ టెక్నాలజీ (ఎస్‌జీఏటీ) భువనేశ్వర్ నుండి 2023వ సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక సీతారాం రుంగ్తా స్మారక పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఖనిజ అన్వేషణ, బంగారు లోహ శాస్త్రంలో చేసిన సేవలకు గాను ఈ పురస్కారం అందించినట్లు తెలిపారు.